ఉన్నత విద్యపై విద్యార్థులు దృష్టి సారించాలి

టిడిపి యువనేత రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

విశాలాంధ్ర-వేపాడ: ప్రతి విద్యార్థి బాల్యం దశ నుండే ఉన్నత విద్య నభ్యసించి తమ బంగారు భవిత పై దృష్టి సారించాలని శృంగవరపుకోట నియోజకవర్గ యువ నేత రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ మంగళవారం ప్రారంభించారు. అలాగే తన సొంత నిధులు లక్షకు పైగా విలువ చేసే 6 బెంచీలు 50 కుర్చీలను గ్రంథాలయానికి అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా విద్యార్థుల్లో పఠనాశక్తి పెంపొందించి, వారిలో విజ్ఞానం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని, అలాంటి గ్రంథాలయాలకు నా వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు గొంప కృష్ణను దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేపాడ,జామి, మండలాల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, లగుడు రవికుమార్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, టిడిపి నాయకులు ఇప్పాక త్రివేణి, సేనాపతి గణేష్,గొర్రిపోటు రమణ,సిహెచ్ .జగన్ వై. సూర్యం,కొటానా అర్జునరావు, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిడ్డంగి వసతి ఏర్పాటు : హార్టికల్చర్ డిడి జమదాగ్ని

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండల సమైఖ్యా ఆఫీసు నందు రైతు ఉత్పత్తుదారుల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సిరువూరి కృష్ణమూర్తి రాజు అధ్యక్షతన, 60 మంది రైతు సంఘాల సభ్యులను ఉద్దేశించి హార్టికల్చర్ డిడి జమదగ్ని గారు కలెక్షన్ సెంటర్ మంజూరు అయిందని చెప్పడం జరిగింది. ఇందులో రైతులు పండించిన ఏ రకమైన పంటలైన నిలువ చేయవచ్చును. మార్కెటింగ్ చేసుకోవచ్చని రైతులకు తెలియపరిచారు. కలెక్షన్ సెంటర్ కు రైతులు భాగస్వామ్యులు కావాలని వంద రూపాయలు సభ్యత్వం తీసుకోమని చెప్పడం జరిగింది. ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ పాత లోన్లు పెండింగ్ లేకుండా చూడండి రైతులకు నిరుద్యోగులకు పిఎం ఈజి కింద తీసుకున్న లోన్లు మరలా ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిడి జమదాగ్ని గారు హార్టికల్చర్ ఆఫీసర్ సిహెచ్ చంద్రశేఖర్, ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ , ఏపిఎం కెల్లా ఉమా మహేష్, సీసీలు రైతులు నిరుద్యోగులు పాల్గొనడం జరిగింది.

సాగు పొలం వద్ద ఫొటో తీస్తేనే ఈక్రాఫ్ నమోదు

వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ రామారావు

విశాలాంధ్ర-జామి: ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న పొలం వద్దకు వెళ్ళి పంట ఫొటోను తీస్తేనే ఈక్రాఫ్‌లో నమోదు జరుగుతోందని జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ వి.టి.రామారావు తెలిపారు. ఈక్రాఫ్ నమోదు పరిశీలనలో భాగంగా బుధవారం ఆయన జామి విచ్చేసారు. గ్రామంలో జన్నివలస వెళ్ళే రహదారిలో ఉన్న వరి పంట పొలాలను పరిశీలించారు. ఆయా పంటల వద్ద జరుగుతున్న ఈక్రాఫ్ నమోదును స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈఏడాది ఖరీఫ్2023లో ఈ-పంట నమోదులో ప్రతీ రైతు సర్వేనెంబర్‌లో ఉన్న పొలం వద్దకు వెళ్ళి ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తేనే యాప్‌లో నమోదు అవుతోందని తెలిపారు. ఈవిదంగా యాప్‌ను రూపొందించారన్నారు. దీనివలన గ్రామ స్థాయిలో వచ్చే సమస్యలు, యాప్‌లో వచ్చే సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం జెడి ఇక్కడకు వచ్చినట్లుగా వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

సీతం లో స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ సెమినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల లో ఇనిషియేటిగ్ స్టార్టప్ అండ్ బిల్డింగ్ ఇట్స్ వాల్యూ పేరుతో కళాశాలలో సీతం ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసీ) లో భాగంగా ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అంకురా పరిశ్రమ వీహాన్ ఎలక్ట్రిక్ అండ్ టెక్ టీమ్ సొల్యూషన్స్ ఫౌండర్ అండ్ సీఈఓ నల్లమల్లి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్ వ్యవస్థ ముఖ్యఉద్దేశం వాటి ప్రాముఖ్యతను, లాభ నష్టాలపై ముఖ్యంగా వివరించారు. ప్రతి ప్రముఖ కంపెనీలు ముందుగా స్టార్టప్గా ఆవిర్భవించడం వాటి ఎదుగుదలకై అందులో ఎదురు అయ్యే అవరోధాలు ఎలా అధిగమించాలి, వాటి మధ్య ఉండే అనేక సాంకేతిక, వ్యాపార కార్యనిర్వహణ కోసం విద్యార్థులకు అవగాహన కల్పించడం జరగింది. అలాగే ప్రస్తుతం సమాజంలో ఉండే సమస్యలు పరిష్కరించడం వాటిని అర్థం చేసుకొని నూతన ఆవిష్కరణలు చెయ్యాలని అభిప్రాయాన్ని తెలియజేశారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ పరిశ్రమ రంగం ఎదుగుతున్న సమయంలో ప్రస్తుత టెక్నాలజీలు ఉపయోగిస్తూ అందుకు గాను చాలా అంకుర కంపెనీలు ముందుకు వచ్చాయి అని రానున్న కాలంలో మరెన్ని కొత్త కంపెనీలు రావాల్సిన అవసరం ఉంది అని విద్యార్థి దశలోనే పరిశ్రమలు కోసం అవగాహన అందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తిలు మాట్లాడుతూ విద్యార్థులకు నూతన ఆవిష్కరణ, అంకుర పరిశ్రమలపై అవగాహన పెంపొందించడంకై కళాశాలలో ఇన్నోవేషన్కు సంభందించిన ఏడు రకాల సెమినార్లు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి సీహెచ్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనితీరు పై సమీక్ష : డిఎమ్‌హెచ్‌ఓ భాస్కరావు

విశాలాంధ్ర-కొత్తవలస: వియ్యంపేట, ఎల్. కోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రా లు సిబ్బందికి వర్క్ ఫర్ఫార్మన్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు వైద్యాధికారి డా " డి. సీతల్ వర్మ తెలిపారు.మూడు పీహెచ్ సి లు సిబ్బంది ని విడి విడి గా రివ్యూ చేశారు.అందరూ సమిష్టి కృషి తో, సమన్వయం తో పని చేయాలనీ తెలిపారు. పీహెచ్‌సి లో డెలివెరీస్ పెంచాలని, ఎన్.సి.డి. సీడీ సర్వే, గర్భిణీలు నమోదు, హైరిస్క్ గర్భిణీలను గుర్తించడం, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఫ్రైడే డ్రై డే లో నీటి నిల్వలు గుర్తించి, దోమలు వృద్ధి చెందకుండా చూసి ఏంటి లార్వా స్ప్రేయింగ్ చేయించాలన్నారు. డెంగీ, మలేరియా వ్యాధులు ప్రభలకుండా, ప్రైవేట్ ఆసుపత్రి లో జ్వరాలు నమోదు కూడ పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోవాలని తెలిపారు. 3పి.హెచ్‌సి లో 100% టార్గెట్స్ పూర్తిచేయాలని వైద్యధికారులు కి సిబ్బంది కి సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సీతల్ వర్మ, సింహాద్రి నాయుడు, సీతామహాలక్ష్మి, మురళి కృష్ణ తదితర్లు పాల్గొన్నారు.

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎంపీడీవో కిషోర్‌కుమార్ కు వినతి

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మండల సమాఖ్య వైయస్సార్ క్రాంతి పథకం లో పనిచేస్తున్న వివో ఏలు అందరూ కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు జడ్పిటిసి గార తౌడు వైసిపి నాయకులు బెల్లాన త్రినాథరావు, సామంతుల పైడ్రాజు ఎంపీడీవో కిషోర్ కుమార్ లకు తమ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ వినతి పత్రంలో తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 10 లక్షల ఉచిత భీమా వర్తింప చేయాలని అర్హులైన వివో ఏలకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ పూర్తిగా రద్దు చేయాలని 2020 నుండి రిజిస్టర్ అయిన గ్రామ సంఘం వివోఏలకు వేతనాలు జనరేట్ చేయాలని వివో ఎ లకు ఆండ్రాయిడ్ సెల్ఫోన్ ఉచితంగా అందించాలని తగు వినతలతో వినతి పత్రాన్ని అందజేశారు మరియు గత 24 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో 400 నుండి 500 కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా చైతన్య పరుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద మహిళలకు సంఘాలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు వారి చెంతకు అందించడంలో అనునిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివో ఏలు కే పార్వతి దాసరి నాగమణి దుర్గాలక్ష్మి ఎల్లేశ్వరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందివ్వాలి : ఉప విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బుధవారం స్థానిక బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను బొబ్బిలి ఉప విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా సైన్స్ స్కూల్ కాంప్లెక్స్ జరుగుతున్న తీరును పరిశీలించి ఉపాధ్యాయులు సైన్స్ కాంప్లెక్స్ ఉపయోగించుకొని వినూత్న బోధనా పద్ధతులు పాటించాలని టి.ఎల్.ఎమ్ సరిగా వాడాలని,విద్యార్థులు సైన్స్ విద్య పట్ల మక్కువ చూపేలా భోధన ఉండాలని, ఉపాధ్యాయులందరూ గ్రేడింగ్ ఎనాలసిస్ సరిగా పాటించి విద్యాప్రమాణాలు మెరుగుదలకు ఉపాధ్యాయులంతా కృషిచేయాలని తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజనం పథకం అమలవుతున్న తీరును పరిశీలించి భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు ప్రతిరోజు మెనూ పాటిస్తూ రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్‌ఎం, ఎండిఎం సిబ్బందికి సూచన చేశారు.3 మరియు 10వ తరగతి విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి ప్రగతిని మదింపు చేయాలని పాఠ్యప్రణాలకు ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని ఎస్ఏ-1 పరీక్షలపై పూర్తిస్థాయి మదింపు గ్రేడింగ్ సిద్ధం చేయాలని ఆదేశించారు.పిల్లలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని,పాఠశాల గ్రౌండ్లో పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని సూచన చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజ అభివృద్ధి కి పాటుపడాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జి.యం.ఆర్. వరలక్ష్మి ఫౌండేషన్ సోషల్ వారెంటర్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలు అనే వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో Gmrit కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ పాల్గొన్ని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఒక జీవిత ఆశయాన్ని ఏర్పచుకుని ముందుకు సాగాలి ఈ క్రమంలో మానసికంగా గాను శరీరంగా గాను ఎదురు అయ్యే అని సమస్యలను దైర్యంగా ఎదుర్కొని కోరుకున్న లక్ష్యన్ని సాధించే వరకు అహర్నిశలు శ్రమించాలి చదువుతో పాటు అని జీవితా నికి ఉపయోగపడే అని విషయాలను కూడా అ శక్తి తో నేర్చుకుంటు నైతిక విలువలుతో బ్రతికినప్పుడు మన జీవితం కూడా మహాత్ములు స్థాయిలో ఆదర్శప్రాయం అవుతుంది మనం చెడు వైపు నడించే ఏ విషయంన్ని అయినా దూరంగా పెట్టండి అలా వుంటే విజయం మీ సొంతం అవుతుందన్నారు. అనంతరం 150 మంది విద్యార్థులకు నైతిక విలువలు కలిగిన పుస్తకాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో %ఎ. ా%.రహినా బేగం ఉపాధ్యాయులు ప్రాజెక్టు మేనేజర్ రెడ్డి రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ప్రభుత్వ పరిపాలన : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ప్రభుత్వ పరిపాలనను ప్రతి ఇంటి గడపవద్దకు తీసుకువచ్చిన ప్రజానాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని బాడంగి మండలం ముగడ గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి పర్యటించారు.అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి కరపత్రాలును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు,ఎంపీపీ బోగి గౌరి,వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేష్,మండల జేసిఎస్ కన్వీనర్ మరిపి శంకర్రావు, వైసీపీ నాయకులు యమాలి శివప్రసాద్,తెంటు మధు, బొమ్మినాయని వెంకటనాయుడు, ప్రభుత్వ అధికారులు, వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

డెంకాడ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

- ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ఆరా
- పలు ప్రభుత్వ కార్యక్రమాలు తనిఖీ

విశాలాంధ్ర-డెంకాడ : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆమె డెంకాడ మండల కేంద్రంలో స్వయంగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఆరా తీశారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ఓటర్లతో మాట్లాడి, వారు అందజేసిన దరఖాస్తులను నిర్ధారించారు. ఇంటింటి సర్వే వివరాలను తెలుసుకున్నారు.

సచివాలయం తనిఖీ

డెంకాడ మండలంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా పినతాడివాడ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. బడి ఈడు వయసు వారంతా తప్పనిసరిగా బడుల్లో ఉండాలని ఆదేశించారు. పాఠశాలల్లో శతశాతం చేరికలు జరగాలని స్పష్టం చేశారు. వలస వెళ్లిన వారు కూడా ఎక్కడో ఒక చోట బడిలో చేరిందీ లేనిదీ ఆరా తీయాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, క్లాప్ మిత్రలకు జీతాల చెల్లింపు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్, పిఎం కిసాన్ పోర్టల్లో నమోదు, మధ్యాహ్న భోజన పథకం, రక్తహీనత కేసులు, జగనన్న గోరుముద్ద తదితర అంశాలపై ఆరా తీశారు.

సర్వే ప్రక్రియ పరిశీలన

జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం క్రింద పినతాడివాడ గ్రామంలో చేపట్టిన స్వామిత్వ సర్వేని కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఇంతవరకు జరిగిన సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. రోవర్ పనితీరు, రాళ్ల పాతే ప్రక్రియను పరిశీలించారు. సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఆరోగ్య పరిరక్షణపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గొడ్డుపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషయన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో వ్యాధిగ్రస్తులు, వారికి ఇస్తున్న మందులపై ఆరా తీశారు. డయేరియా కేసులు ఎక్కువగా ఉన్నాయని తెలుసుకొని, రక్షిత త్రాగునీటి సరఫరాపై ప్రశ్నించారు. తగిన జాగ్రత్తలు తీసుకొని, వైద్య సహాయం అందించాలని వైద్యులను ఆదేశించారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తమ గ్రామాన్ని మోపాడ పిహెచ్‌సికి బదులుగా, డెంకాడ పిహెచ్‌సికి మ్యాపింగ్ చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు.

ప్రాధాన్యతా భవనాలను పూర్తి చేయాలి

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గుణుపూరుపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు. మిగిలిఉన్న చిన్నచిన్న పనులను వారం రోజుల్లో పూర్తిచేసి, వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, డిఎల్‌డిఓ లక్ష్మణ్, తాశిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ స్వరూపరాణి, ఇతర మండల స్థాయి అధికారులు, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఆధ్వర్యంలో పాదయాత్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర గురువారం నాటికి 200 రోజులు పూర్తవుతున్న సందర్భంగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా గురువారం నాడు వెంకంపేటగోళీల నుండిఎం ఆర్ నగరం వరకు మూడు కిలోమీటర్ల దూరం టీడీపీనేతలు, అభిమానులు, కార్యకర్తలతో పాదయాత్ర జరపబడునని నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర తెలిపారు.నియోజకవర్గ తెలుగుదేశంపార్టీశ్రేణులు,నాయకులు, కార్యకర్తలు,యువత, ఐటీడీపీ అభిమానులు అధికసంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీతానగరం వంతెన పనులకు మూడు నెలల క్రితమే నిధులు మంజూరు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: కొన్నినెలల క్రితం నుండి నిధులు మంజూరుకాక నిల్చిపోయిన సీతానగరం రోడ్డు వంతెన పనులకు మూడు నెలల క్రితమే ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు. బుధవారం ఆయన విజయవాడ నుండి స్తానిక విలేకరులతో ఫోన్ చేసి మాట్లాడారు. వంతెన పనులు ప్రారంభం చేసి మార్చిలోగా పూర్తిచేయాలని ఇప్పటికే గుత్తేదారును, అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దీనిపై అధికారులు త్వరితగతిన పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంవల్ల నదిలో పనులు చేయడం సాధ్యంకాదని అధికారులు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. వంతెన పనులకు నిధుల కొరతలేదని, తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అధికారులపై మాట్లాడటం జరిగిందన్నారు. దీనిపై ఉన్నతాధికారులతో కూడా సమీక్షచేసి సమస్య తీవ్రతను తెలియజేసి, నిధులు మంజూరుకు తానుచేసిన కృషిని వివరించారు.

కలెక్టర్ కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్ నిర్వాహకురాలు

విశాలాంధ్ర-పార్వతీపురం : రక్షా బంధన్ లో భాగంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు పార్వతీపురం బ్రహ్మ కుమారీస్ ఆశ్రమ నిర్వాహకులు రక్షా బంధన్ ను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రక్షా బంధన్ కట్టి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

బడి బయట పిల్లలను గుర్తించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. స్థూల నమోదు నిష్పత్తి (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) సర్వేపై బుధవారం మండల పరిషత్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2005 సెప్టెంబరు 1వ తేదీ నుండి 2018 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించిన పిల్లలు పాఠశాలలో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బడి బయట ఉన్న పిల్లల కోసం సర్వే నిర్వహించి తక్షణం నివేదిక సమర్పించాలని, సర్వేను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యాసర్వేలో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన విద్యార్థులు, మృతి చెందిన విద్యార్థులు, కనిపించకుండా ఉన్న విద్యార్థుల వివరాలు ఉంటే నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో సంక్షేమ, విద్యా సహాయకులు పర్యవేక్షణ చేసి వాలంటీర్ల ద్వారా సర్వే పూర్తిచేయాలని అన్నారు. సర్వేలో వాలంటీర్లు విధిగా విద్యార్థుల ఆధార్ సంఖ్య నమోదు చేయాలని, గ్రామంలో ఉన్నప్పటికీ బడి బయట ఉన్న పిల్లల జాబిత, 12వ తరగతి ఉత్తీర్ణులైన వారి జాబిత, ఇతర జిల్లాల్లో చదువుతున్న విద్యార్థుల జాబిత తయారు చేయాలని ఆదేశించారు. సర్వేలో నాణ్యత ఉండాలని, శత శాతం స్థూల నమోదు నిష్పత్తి ఉండాలని అన్నారు. నాణ్యమైన సర్వే చేసిన వారికి తగిన ప్రోత్సాహం ఉంటుందని చెప్పారు. 2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఇంటర్మీడియట్ వరకు శత శాతం స్థూల నమోదు నిష్పత్తి జరగాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. ప్రేమ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

ఐటిడిఏ పీవో కల్పన కుమారి

విశాలాంధ్ర-సీతంపేట. ఐటిడిఏ పరిధిలో జరుగుతున్నటువంటి పలు అభివృద్ధి పనులను మరియుఇంకా ప్రారంభం కాని ఇంజనీరింగ్ పనులను వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ పీవో కల్పన కుమారి అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ లే అవుట్లలో నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జల జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ భవనాలను త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓబి వంతెన పనులు పరిశీలించిన టిడ్కో చైర్మన్ జమ్మాన



విశాలాంధ్ర -సీతానగరం: సీతానగరంలో సువర్ణముఖి నదిపై నిర్మిస్తున్న ఆర్ఓబి వంతెన పనులు తక్షణమే చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ కోరారు.బుదవారం ఆయన స్తానిక నాయకులతో కలిసి నిలిచిపోయిన వంతెన పనులు పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసినట్లు ఇటీవల సంబంధిత మంత్రి తెలిపారని ఆయన చెప్పారు. సత్వరమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. అనంతరం బుడ్డిపేట వెళ్లి జగనన్న ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్తానిక నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 1, 4 తేదీల్లో ధర్నా



విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలో అధిక ధరలు తగ్గించాలని, ఉద్యోగాలు ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని బిజెపి, వై సీ పీ ప్రజా వ్యతిరేక విధానాల పై సంతకాల సేకరణ చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడు, వి ఇందిరా ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వలన ధరలు విపరీతంగా పెరిగాయని, విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రతి నెలా పెంచుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అమ్మివేస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని, ప్రకృతి వనరులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పచెప్పడానికి చూస్తున్నారన్నారు ప్రజంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఈరోజు, రేపు సంతకాల సేకరణ చేసి సెప్టెంబర్ న సచివాలయం వద్ద, సెప్టెంబర్ 4 న మండల ఆఫీసులవద్ద జరిగే ధర్నాలో ప్రజలంతా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ టి ప్రభాకర్, మండల నాయకులు పిట్టల సీతారాం, దాడి సింహాచలం, బిరుసు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని సంతకాల సేకరణ



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుధరలు పెంచు తూ ప్రజలపై భారాలు మోపుతున్నాయని నిరసనగా పట్టణ ప్రధాన రహదారిలో సంతకాల సేకరణ చేసారు. కార్యక్రమంలో అత్యధికంగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యమ్మల మన్మధరావుగొర్లి వెంకటరమణ,రెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ కంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకులు ధరలు రోజురోజుకీ పెంచుతున్నారని ఇందులో భాగంగా సెప్టెంబర్ 1న సచివాలయాల ముందు, 4న తహశీల్దారు కార్యాలయాల ముందు నిరశన కార్యక్రమములు ప్రజలంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రెడ్డి శ్రీదేవి,పాకల, సన్యాసిరావు బంకురు సూరిబాబు, మాన్యం గౌరీ, గెద్ద తులసి,మరియు చౌక్కాపు చంద్రమౌళి, వేమకోటి ఈశ్వరరావు,గోవింద పండా ప్రజలు పాల్గొన్నారు.

దస్తావేజ్ రైటర్స్ పెన్‌డౌన్



విశాలాంధ్ర-పాలకొండ: పట్టణంలో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయానికి సంబంధించి దస్తావేజు రైటర్స్ బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి స్థానిక సబ్‌రిజిస్ట్రర్ కె. సత్యన్నారాయణమూర్తికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి కార్డు ప్రైమ్ 2.0 నుంచి ఉపసంహరణ చేసుకోవాలని ఆ వినతిలో కోరారు. ఈ సందర్భంగా రైటర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఈ జీవో కారణంగా మా బ్రతుకులు పోతాయని, తరతరాలుగా ఈ వ్యవస్థలోనే మేము కొనసాగుతున్నామని, దయచేసి మా కడుపులు కొట్టొద్దని మీడియా ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొండదాడి రఘుబాబు, రాజాం రవికిశోర్, కొట్టిశ రమా ప్రసాద్, వై. సూర్యారావు పాత్రో, రాజాం పవన్, రాజు, కుప్పన్నగారి వెంకటరమణమూర్తి, పెద్దఎత్తున దస్తావేజు రైటర్లు పాల్గొన్నారు.

అడవులు, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ...

పిడిఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రి

విశాలాంధ్ర-బెలగాం: ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేసి, పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ, దేశ మన్య సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి పాలకులు తీసుకొస్తున్న అటవీ సంరక్షణ చట్ట సవరణలను వ్యతిరేకిస్తూ పిడిఎస్ఓ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కె. సోమేష్ అధ్యక్షతన బుధవారం ఆర్కే జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిడిఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. రుద్రి మాట్లాడుతూ అడవులను పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అడవులు తగ్గిపోతే ఆ ప్రభావం మొత్తం భూమండలంపై ఉంటుందని ప్రతి దేశ భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలని కానీ దేశంలో 28శాతం అడవులు మాత్రమే ఉన్నాయని, ఐనప్ప టీకీ 2020- 21 సంవత్సరాలలో దాదాపు 5,543 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన అటవీ భూమిని కార్పొరేట్లకు ప్రభుత్వాలు దారాదత్తం చేశాయని ఇలా అయితే ఈ 28 శాతం కూడా రోజురోజుకు తగ్గుతుందని ఇప్పుడు ఈ కొత్త అటవీ సంరక్షణ చట్టం రైల్వే లైనులు, జాతీయ రహదారులు, పైప్ లైన్లు, భద్రతాపరమైన సదుపాయాలు, రక్షణ శిబిరాలు, వైర్లెస్ స్టేషన్లు, వంతెనలు, ఎకో టూరిజం, సఫారీ పార్కులు, తదితర ప్రాజెక్టులకు నియంత్రణ నిబంధనలు పాటించవలసిన అవసరం నుండి మినహాయింపు కల్పిస్తుందని దీనివల్ల అడవుల లో కట్టడాలు పెరిగిపోయి అడవుల సంఖ్య మరింత తగ్గే అవకాశం ఏర్పడు తుందని అలాగే దేశ సరిహద్దు రేఖ నుంచి 100 కిలోమీటర్ల వరకు ఉన్న భూములను ఎటువంటి ఆంక్షలు లేకుండా కార్పొరేట్లకు బదిలీచేసే అవకాశాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుందని దీని ద్వారా పర్యావరణ సమస్యలు మరింత పెరుగుతాయని రాబోయే కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి హిమాలయాలు కరిగిపోతాయని పీల్చుకోవడానికి ఆక్సిజన్ కూడా దొరకని పరిస్థితి ఏర్పడ వచ్చుమోనని కావున ఈ రకమైన చట్టాలను వ్యతిరేకంగా విద్యార్థులందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్వైఎస్ జిల్లా నాయకులు పి. అసిరి మాట్లాడుతూ ప్రభుత్వాలు అటవీ భూభాగం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఎక్కడికి అక్కడ చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసి అడవిలో దొరికే సహజ ఉత్పత్తులన్ శాస్త్రీయ పద్ధతిలో సేకరించి ఉపాధిని కల్పించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనివలన ఒకవైపు అడవులను కాపాడుకుంటూనే మరో వైపు యువతకు ఉపాధిని చూపించగలుగు తామన్నారు. గిరిజన నాయకులు మద్రి చెంచు మాట్లాడుతూ గిరిజనులు తరతరాలుగా అడవులలోనే అక్కడున్న జీవజాతులతో కలిసిపోయి జీవిస్తున్నారని అన్నారు. వాళ్లు పోడు వ్యవసాయం చేస్తున్నప్పటికీ అక్కడ మరల మొక్కలు మొలిచి అడవి తయారవుతుందని దాని ద్వారా పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదని కానీ అడవులలోకి భారీ పరిశ్రమలు ప్రవేశించి నట్లయితే ఆ పరిశ్రమలు తవ్వి తీసే ఖనిజాల వలన విపరీతంగా కాలుష్యం ఏర్పడుతుందని దాని వలన అడవులు నాశనమౌతాయని చుట్టుపక్కలున్న జీవజాతులు, గిరిజన ప్రజానీకం, మైదాన ప్రాంత ప్రజానీకం కూడా కాలుష్యం బారిన పడతారని కావున అడవుల పరిరక్షణకు పర్యావరణ పరిరక్షణకు మైదాన ప్రాంత వాసులు కూడా గిరిజనులతో చేయి చేయి కలిపి నడవాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్ఓ సభ్యులు రాఘవేంద్ర, శివకుమార్, ధనుంజయ్, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

డా.వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని భవానీనగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మి సీబీఎస్ఈ పబ్లిక్ స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు అన్ని పండుగల ఆవశ్యకత తెలియజేయాలని స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి సూచనల మేరకు ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాఠశాలలో పిల్లలు అందరి చేత రాఖీ పౌర్ణమి జరిపించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా రాఖీలు తయారు చేసి క్లాసులో ఉన్న పిల్లలు, బోధనేతర సిబ్బందికి రాఖీలు కట్టారు. నేటి తరం విద్యార్థులకు అన్ని పండగల ఆవశ్యకత తెలియజేయటానికి సంస్కృతి, సంప్రదాయం ముఖ్య ఉద్దేశం పిల్లలు అందరూ తెలుసుకోవాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వంలా అన్ని పండగలను కుల మతాలకు అతీతంగా విద్యార్థులంతా కలిసి జరుపుకోవాలని పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ పిలుపునిచ్చారు.

ఇంటర్, 10వ తరగతి శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి : జిల్లా సమన్వయకర్త పద్మజ

విశాలాంధ్ర-వేపాడ: 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీ డియట్ పదవ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా సమన్వయకర్త టి. పద్మజ సూచించారు. మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలను ఆమె మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు. ముందుగా ఇంటర్మీడియట్ 10వ తరగతి విద్యార్థులలో ప్రతిభను పరిశీలించారు. ఇంకా మెరుగైన విద్యాభ్యాసంకై కృషి చేయాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠశాలలో గల గ్రంథాలయంను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యనభ్యసనంపచేసి ఇంటర్మీడియట్ పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత దిశగా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాఠశాల ప్రిన్సిపాల్ టీ. ఫ్లోరెన్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తాటిపూడి గురుకుల బాలికల కళాశాల కిచెన్లో పనిచేయుటకు మహిళా వర్కర్లు కావాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం తాటిపూడి గురుకుల బాలికల కళాశాల కిచెన్లో పనిచేయుటకు హెల్పర్, మల్టిపర్పస్ వర్కర్లుగా పనిచేయుటకు అర్హత గల ఇద్దరు మహిళా అభ్యర్థులు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ సి.శారదా బాయ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ ఇద్దరు మహిళలు విద్యార్హత 10వ తరగతి పాసయి ఉండాలన్నారు. ఇక వంట శాలలో హెల్పరుగా పని చేయుటకు అర్హత గల మహిళలు తమ దరఖాస్తులను ఈనెల 31వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో అందజేయవలసిందిగాను, అలాగే ఇతర ఎటువంటి సమాచారం కావాలన్న కళాశాల ప్రిన్సిపాల్ నెంబరు 8712625071 సంప్రదించాలని ఇందులో పేర్కొన్నారు.

కుమ్మరిపేట ఎంపీపీ స్కూల్ ను ఎంపీడీఓ తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఎం.ఆర్.అగ్రహారం పంచాయతీ మధుర గ్రామం కుమ్మరిపేట ఎంపీపీ స్కూల్ ను తనిఖీ చేసిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా పిల్లల మరియు ఉపాధ్యాయుల హాజరు పట్టీలు, మధ్యాహ్న భోజన పథకం స్టాక్ రిజిస్టర్లు, జగనన్న గోరుముద్ద పథకం పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమవుతూ టీచర్లు ఏ విధంగా బోధిస్తున్నారో? మధ్యాహ్న భోజనం ఏవిధంగా అందిస్తున్నారో? విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. మరియు పిల్లలకు వారి సిలబస్ పై వివిధ రకాల ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టడం, కష్టతరమైన ఆంగ్ల పుస్తకములను చదివించడం జరిగింది. తదుపరి చాలాచక్కగా విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు, ప్రతిభ చూపించిన విద్యార్థులకు అభినందనలు తెలపడం జరిగింది. ఇక మీదట కూడా ఈ విధముగానే పిల్లలకు విద్యతో పాటు పఠనంలో కూడా మెలకువలు నేర్పుతూ వుండాలని ఉపాధ్యాయుల వారికి సూచించారు.

వరి సాగు, యాజమాన్య పద్ధతుల పై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బుదవారం పెదపాలవలస గ్రామము లో ప్రకృతి వ్యవసాయం లో వరి సాగు, యాజమాన్య పద్ధతులు అను అంశము పై వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ అనుబంధం తో అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కే. గోవిందమ్మ నిర్వహించడం జరిగినది. రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా విత్తన శుద్ధి నుంచి పంట యాజమాన్యం వరకు వివిధ దశలలో అవలంబించవలసిన యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగినది. దీనితో పాటు సూడో మోనాస్ (జీవన సిలెంద్ర నాశిని) ఉపయోగం, నీటి యద్దడి చిన్న తెగుళ్ల నివారణకు పేడ ఇంగువ ద్రావణం తయారీ విధానం చూపించడం జరిగినది. ఈ సమావేశం లో ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ సింహాద్రి నాయుడు,వ్యవసాయ విస్తరణ అధికారి ఇందిర, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆదిలక్ష్మి, గ్రామ పెద్దలు , రైతులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం గౌరవ అధ్యక్షులు యమ్మల మన్మధరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా ఇప్పటికీ వీఆర్ఏలు సమస్య పరిష్కారం చేయకపోగా శాంతియుతంగా సమస్య చెప్పుకుందామని చలో విజయవాడకు వెళ్లిన గ్రామ రెవెన్యూ సహాయ కులపై నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమంగా అరెస్టులు చేయడం చాలా సిగ్గుచేటు ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చెయ్యాలన్నారు. వీఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు గరుగుబిల్లి ఈశ్వరరావు కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలు చేయాలని పేస్కేలు ఇవ్వాలి సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలి నామినీలకు వీఆర్ఏలుగా గుర్తించాలి అర్హత ఉన్న వీఆర్ఏలకు ఎటెండరు వాచ్మెన్ కంప్యూటర్ ఆపరేటర్ పదోన్నతులు కల్పించాలి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటీయు డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రీను,అప్పలస్వామి. నారాయణ, గణేషు,నిర్మల,లక్ష్మమ్మ,బాబురావు పాల్గొన్నారు.

అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

ఉపసభాపతికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోదర సోదరీమణుల మధ్య అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నగరంలోని తన నివాసం వద్ద ఆయనకు బ్రహ్మకుమారీస్ విజయనగరం సంస్థ ఇన్చార్జి బీకే అన్నపూర్ణ, బీకే మంజూష రక్షాబంధనం కట్టారు. ఆయనకు తిలకం దిద్ది, శుభాకాంక్షలు తెలిపారు. తనకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలకు ఈ సందర్భంగా కోలగట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీకే గణేష్ పాల్గొన్నారు. అనంతరం ఉప సభాపతి మాట్లాడుతూ, ఈ పండుగ రోజున అక్కాచెల్లెళ్లు.. వారి సోదరులు తమకు జీవితాంతం అన్ని విషయాల్లో రక్షణగా, అండగా నిలవాలని కోరుతూ సోదరుల మణికట్టు చుట్టూ రాఖీలను కడతారని తెలిపారు. నియోజకవర్గ సోదరీమణులందరికీ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాఖీ పండగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పూడికతీత పనులను పరిశీలించిన ఉపసభాపతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని జొన్నగుడ్డి వద్ద పెద్ద కాలువలో భారీగా పూడికలు పేరుకుపోయి, మురుగునీరు నిల్వ ఉండిపోవడంతో ఏపీ శాసనసభ ఉపసభాపతి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి సంబంధిత సిబ్బందితో మాట్లాడి పనులు చేయించారు. బుధవారం మధ్యాహ్నం స్వయంగా పూడికతీత పనులను పరిశీలించారు. చెత్తాచెదారాలను తొలగించి మురుగనీరు సాఫీగా పోయేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఇప్పిలివీధి వద్ద రహదారిపై కుళాయి నీరు లీకేజీలు ఉండటాన్ని పరిశీలించి, వెంటనే నగరపాలక సంస్థ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. లీకేజీని అరికట్టేందుకు శాశ్వత పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్ కుమార్, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కరించడంలో ప్రధాని మోడీ విఫలం

సమరభేరి ప్రారంభ కార్యక్రమంలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: దేశంలో నిరుద్యోగ యువత సమస్య పరిష్కరించడంలో, ధరల పెరుగుదల నియంత్రించడంలో ప్రధాని మోడీ విఫలమయ్యారని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ విమర్శించారు. భారత్ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐఎం) ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా శృంగవరపుకోట మండలం, వెంకటరమణపేట గ్రామంలో సమరభేరి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని బుధవారం ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ్మినేని మాట్లాడుతూ ప్రధాని మోడీ గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతోందన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు రాష్ట్రాలకు జారీ చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకి అనుమతి ఇచ్చేది లేదని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం బెదిరిస్తుందన్నారు. ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అత్యుత్సాహంగా అమలు చేస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతోందని ఆరోపించారు. ఈ భారాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగాల్లో ఖాళీ ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అధిక ధరలను అదుపుచేయాలని, సరసమైన ధరలకు నిత్యవసరాలు అందించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, ఎరువులు ధరలు తగ్గించాలని, కౌలు రైతులకు రుణాలు ఇచ్చి గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని, సోమనాథం కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో కోతలు విధించడం సరికాదన్నారు. బడ్జెట్ ఎక్కువ కేటాయించి పల్లె ప్రజలను ఆర్థికంగా ఆదుకోవాలని, ధరలు నియంత్రణ చట్టం పునరుద్ధరణ చేసి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన చట్టంలో హామీలు అమలు చేయాలని, పెరిగిన విద్యుత్ చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, ఇతరత్రా పెరిగిన ధరలు తగ్గించాలని, అటవీ హక్కు చట్ట ప్రకారం గిరిజన రైతులకు 10 ఎకరాలు భూమి ఇవ్వాలని, సాగులో ఉన్న వారికి పట్టాలు మంజూరు చేయాలని, బీజేపీ 2014 అధికారం రాకముందు మేము అధికారంలోకి వచ్చినట్లయితే దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తానని చెప్పి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వంచించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీల తగ్గింపు కోసం ప్రజలు ఆందోళనకు సిద్ధపడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు వివిధ రూపాలలో ఆందోళనకు సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందని, ప్రజానీకం ఈ ఆందోళనల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఆగస్టు 30 నుండి ప్రచారం, సంతకాల సేకరణ, సెప్టెంబర్ 1నుండి గ్రామ, వార్డు సచివాలయాలకు విజ్ఞాపన పత్రాలు సమర్పణ, సెప్టెంబర్ మూడున నిరుద్యోగ వ్యతిరేక దినం, సెప్టెంబర్ 4న మండల కేంద్రాల వద్ద ధర్నాలు, ఇందులో ప్రజలు నిరుద్యోగులు, రైతులు కార్మికులు పాల్గొవాలని బీజేపీ నుంచి దేశాన్ని, ఈ దేశ ప్రజానీకాన్ని కాపాడుకోవాలి అంటే పోరుబాట తప్పనిసరని మరో స్వతంత్ర పోరాటాన్ని చూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చల్లా జగన్, మద్దిల రమణ, ఎర్రప్రగడ భాస్కరరావు, పోకల భాస్కరరావు, బొమ్మలూరి శంకర్రావు, సేనాపతి రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి జగనన్న రక్ష : ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర-డెంకాడ: ప్రతి పేదవాడి కలల సహకారానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రక్షగా ఉంటాడని పేదల కొరకు నిత్యం ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు అన్నారు బుధవారం రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా పెదతాడివాడ హైస్కూల్లో రాష్ట్రానికి రక్ష జగనన్న అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా విద్యార్థులు పెరిగారని నాడు నేడులో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థల తలదన్నే రీతిలోప్రభుత్వ బడులను తయారు చేశారని అన్నారు అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటాడని రక్షకుడు గా నిలుస్తాడని రానున్న రోజుల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు యోగ కి సంబం ధించిన సాంస్కృతి కార్యక్ర మాలు నిర్వహించారు ఈ కార్య్ర కమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యా యులు గ్రామ కార్యదర్శి వైసీపీ నాయకులు త్రినాథ్ ఎంపీటీసీ జగన్నాథం రమేష్ గ్రామ మాజీ వైఎస్ సర్పంచ్ గుండాలపేట రమణ సారిక గౌరీ వైసిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ కై ప్రభుత్వ నూతన విధానాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన రిజిస్ట్రేషన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, విజయనగరం జిల్లా దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘాల పిలుపు మేరకు బుధ, గురువారాల్లో అనగా (30, 31తేదీల్లో) రెండు రోజులు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామని స్థానిక లేఖర్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్లు శ్రీనివాస దత్తు, ఆడారి సూరిబాబు, బివీ శివ, వి.మహేష్, గోవింద, తదితరులు మాట్లాడుతూ ఈ రెండు రోజులు ఎటువంటి కార్యకలాపాలు జరగవని స్పష్టం చేశారు. అలాగే ప్రజలు కూడా మాకు సహకరించవలసినదిగా పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి దస్తావేజు లేఖర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని లేఖర్లు కోరుతున్నారు.

గ్యాస్ తగ్గింపుపై ప్రజలు హర్షం

విశాలాంధ్ర-గజపతినగరం: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర తగ్గించడంలో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారని భారతీయ జనతా పార్టీ గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర ఈశ్వరరావు అన్నారు బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు పెరగడం వల్ల ఆర్థికంగా నిరుపేదలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి ధరలు తగ్గించారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు సురేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-వేపాడ : మండలం లోని కృష్ణా రాయుడుపేట పంచాయతీ శివారు అంకాజోస్యల పాలెం గ్రామానికి చెందిన మండల జెసిఎస్ ఇంచార్జ్ బోజంకి శ్రీను మేనల్లుడి వివాహ మహోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా ఈ వివాహ వేడుకల్లో వేపాడ, ఎల్.కోట,ఎంపీపీలు దొగ్గ సత్యవంతుడు(సతీష్),గేదెల శ్రీనివాసరావులు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్మలూరి జగన్నాథం, మండలంలోని పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వరి పంట సాగులో తెగుళ్ల నివారణ పై అవగాహన

విశాలాంధ్ర-దత్తిరాజేరు: పెదమానాపురం సచివాలయంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో వరి పంట సాగులో తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ఏడి ఏ మహారాజన్, శాస్త్రవేత్తలు హాజర య్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో వచ్చే అగ్గి తెగులు, పాము పొడ తెగులు నిర్మూలన సూడోమోనస్ ఉపయోగం పై రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగులో ముందుగా మేల్కొంటే వ్యవసాయ సాగులో నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే వరి పంట తెగులు నుంచి తప్పించగలమని అన్నారు. దీనికోసం కొన్ని మందులను రైతులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ తేజేశ్వరరావు, రైతులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఆశయాలకు అధికార పార్టీ నాయకులు తూట్లు

పార్టీ నాయకులే జగనన్న లేఅవుట్‌పై హైకోర్టులో ఫిర్యాదు

- ఇళ్ల నిర్మాణం ఆపాలని హైకోర్టు ఆదేశం
- నిరాశతో అవస్థలు పడుతున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర-వేపాడ : అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల సాకారం చేసేందుకుగాను శ్రీకారం చుట్టి రాష్ట్రంలో 32లక్షల ఇళ్ల నిర్మాణాలకు సిద్ధమై ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇళ్లల నిర్మాణాలకు అర్హులైన పట్టాదారులకు పట్టాలు ఇప్పించి తద్వారా ఈ ఇల్లు నిర్మించే దిశగా ప్రభుత్వ అధికారులచే స్వరవ చూపించి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేసి ఇప్పటికే చాలా గృహాలు నిర్మించి పేదవాడి సొంత ఇంటిక కళ నెరవేర్చారు. దీంతో అనేకమంది పేదవారు సొంత ఇంటిని నిర్మించుకొని వారి కళ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమైందని అంతు పట్టని ఆనందంతో సంబర పడుతున్నారు). కాని వేపాడ మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో అధికార పార్టీ నాయకుల తీరు అందుకు విరుద్ధంగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అనడంలో సందేహం లేదు. గ్రామంలో సొంత ఇల్లులు లేకుండా నిజమైన అర్హులుగా 5గురు లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ రెవెన్యూ అధికారులు జగనన్న లేఅవుట్ పేరుతో ప్రతి లబ్ధిదారునికి సెంటున్నర భూమి చొప్పున ఇల్ల పట్టాలు మంజూరు చేయగా ప్రతి లబ్ధిదారు ఇల్లు నిర్మించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యుత్ కనెక్షన్ తో పాటు లేఅవుట్లో బోరుబావి తవ్వించి చేతి బోరు బిగించారు. అయితే ఇదే స్థలంలో జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేసి ఇల్లు పట్టాలు ఇవ్వడం ఎవరికి ఎటువంటి ఇబ్బందులు గాని నష్టం గాని చేకూరని ప్రదేశంగా గుర్తించి నాడు గ్రామ పెద్దలందరి సమక్షంలో సమన్వయ పరిచి పట్టాలు ఇవ్వగా నేడు గ్రామములో అధికార పార్టీ నాయకుల సమన్వయం లోపించడంతో వర్గ విభేదాలతో జగనన్న లేఅవుట్ స్థలం చెరువు గర్భంలో ఉందని గ్రామంలో రాజకీయ విభేదాలతో అధికార పార్టీ నాయకులే జగనన్న లే అవుట్ పై హైకోర్టులో ఫిర్యాదు చేశారని దాంతో హైకోర్టు చెరువు గర్భాలలో జగనన్న లేఅవుట్ వేసి ఇల్లు నిర్మించడమేమిటని దాంతో ఇల్లు నిలుపుదల చేయాలని హైకోర్టు స్టే ఇచ్చిందని తహసిల్దార్ ప్రసన్నకుమార్ లబ్ధిదారులను ఇల్లులను నిర్మించకుండా నిలిపివేశారు. కాగా ఈ విషయంపై గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుల తీరు చూస్తే అధికార పార్టీలో ఉన్నామని చెప్పుకోవడమే తప్ప పార్టీ అధిష్టానం ఆదేశాలు గాలికి వదిలేసి రాష్ట్ర సీఎం ఆశయాలు ఏమైనా పర్వాలేదు కానీ మేము అనుకున్నది జరగాలన్న పట్టుదలతో ఒకరిపై ఒకరికి ఉన్న అక్రోశంతో అర్హులైన నిరుపేదలకు ఇబ్బందులకు గురి చేయడమేనని అలాగే ఇటు అధికారులను ఇబ్బందులు పెట్టడంతో పాటు మేము అనుకున్నది సాధించామని కొందరు అధికార పార్టీ నాయకులు సరదాలతో కూడిన ఉత్సాహాలు చూపిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరవేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆశయంతో పనిచేస్తుంటే అందుకు విరుద్ధంగా వ్యవహరించిన నాయకుల తీరుని జిల్లా, నియోజకవర్గ పార్టీ పెద్దలు ఈ విషయంపై ఎంతవరకు న్యాయం చేసి పేదవాడి నిర్మించుకుంటున్న సొంత ఇంటి కల సాకారం చేస్తారో వేచి చూడాల్సిందే.. ఈ విషయమై తహసిల్దార్ కె. ప్రసన్నకుమార్ వివరణ కోరగా : - మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన 5గురు లబ్ధిదారులకు అదే గ్రామానికి అనుకొని ఉన్న గుడివాడ రెవిన్యూ సర్వే నంబర్ 207లో జగనన్న లే అవుట్ పేరుతో గత తహసిల్దార్ ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా ఇల్లను నిర్మించుకోవడం వాస్తవమేనని అయితే గ్రామానికి చెందిన కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఇల్లు నిర్మాణాలను ఆపాలని స్టే ఇచ్చిందని దీంతో లబ్ధిదారుల ఇల్ల నిర్మాణం ఆపించడం జరిగిందని తదుపరి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని ఆయన అన్నారు.

చదరపు మీటరుకు 33 కుదుర్లు ఉండాలి

వ్యవసాయాధికారికే తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : సార్వా సీజన్లో ఒక చదరపు మీటరు లో వరి పంట కుదుర్లు 33 కి తక్కువ లేకుండా ఉండాలని అప్పుడే దిగుబడి బాగా వస్తుంది అని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు చెరుకుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతూ మన జిల్లాలో వరి పంట దిగుబడి తక్కువగా ఉండటానికి చదరపు మీటర్ పరిధిలో ఉండాల్సిన మొక్కల సంఖ్య కంటే తక్కువ ఉండడం వలన దిగుబడి తక్కువగా వస్తుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారని ఒక చదరపు మీటరు లో 33 కుదుర్లు ఉండేటట్టుగా ఒక్కో కుదురుకు రెండు లేదా మూడు మనలు మాత్రమే ఉండేటట్టుగా బురదపదునులో తేలికపాటి నాట్లు నారు చివర కొనలు తుంచి వరుసలలో నాటుకుంటే సాంప్రదాయ రైతు పద్ధతి కంటే కనీసం మూడు లేదా నాలుగు బస్తాల అధిక దిగుబడి సాధించవచ్చు అని రైతులు తప్పకుండా ఈ పద్ధతిని పాటించాలని కోరారు కానీ రైతులు ఒక చదరపు మీటరు లో 21 నుండి 24 కుదుర్లు మాత్రమే ఉండేటట్లుగా నాటుతున్నారని అలాగే ఒక్కో కుదురుకు 7 నుంచి 8 పిలకలు నాటుతున్నారని దీనివలన కంకులు వేసే పిలకల సంఖ్య తగ్గిపోవడం వలన అలాగే కంటిలో వచ్చే గింజల సంఖ్య కూడా తగ్గడం వలన రావాల్సిన దిగుబడి కంటే రెండు మూడు బస్తాలు తక్కువగా వస్తున్నాయని రైతులు ఈ విషయాన్ని గ్రహించాలని ఇలాంటి సరియైన యాజమాన్య పద్ధతులను తెలియజేయడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా ఆరోగ్యవంతమైన పంటను పండించడాని కె డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు సురేష్ మరియు రమణ మరియు రైతులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్న మోడీ

సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ.

విశాలాంధ్ర-వేపాడ : దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని బొద్దాం గ్రామంలోని ముస్లిం సోదరులతో సిపిఎం నేత చల్లా జగన్ బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ మణిపూర్ లో క్రిస్టియన్ల పైన హర్యానాలో ముస్లింల పైన బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు అతి కిరాతకంగా దాడులు చేసి,మహిళలను వివస్త్రాలను మానభంగాలు చేయడం ముస్లింల దుకాణాలపై దాడి చేయించడం,వారిని చంపడం దేశానికి అభద్రతని తెలిపారు. లౌకిక రాజ్యంలో మత సమస్యలకు తావు లేకుండా చూడాలన్నారు. నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని మోడీని ప్రశ్నించారు. దేశంలో 35 సంవత్సరాల లోపు యువకులు 65 శాతం ఉన్నారని వారికి మోడీ ప్రభుత్వం ఉద్యోగ కల్పన కల్పించలేదన్నారు. అలాగే బొద్దాంలో నివసిస్తున్న ముస్లింలకు కనీస అవసరాలు లేక 50 ఏళ్లుగా పూరి గుడిసెల్లోనే నివాసం ఉంటున్నారని వారికి పట్టాలు ఇవ్వాలన్న డిమాండ్ తో స్థలంలో జెండాలు పాతి పోరాడితే పట్టాలిచ్చారు గాని నేటికీ స్థలం చూపించలేదన్నారు. స్థలాన్ని చదును చేయాలన్న నేపనతో కాలయాపన చేస్తున్నారన్నారు. అదే విధంగా సిపిఎం నేత చల్లా జగన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలుమూరి శ్యామ్, షేక్ అబ్దుల్లా, షేక్ బుడతో పాటు ముస్లిం యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడుబండికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారి శైలజ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి శృంగవరపుకోట కాపు వీధిలో గల ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరియ విశ్వవిద్యాలయం ఆశ్రమం ఇన్చార్జి శైలజ సిస్టర్ రక్షాబంధన సందర్భంగా రాఖీ కట్టారు. ఎమ్మెల్యేకి రాఖీ విశిష్టత, ఆధ్యాత్మిక రహస్యాన్ని బ్రహ్మకుమారి శైలజ వివరించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు తదితరులు ఉన్నారు.

అలమండ ఇన్‌చార్జి కార్యదర్శిగా హేమాంజలి

విశాలాంధ్ర-జామి: మండలంలోని రెండవ అతిపెద్ద పంచాయితీగా ఉన్న అలమండ పంచాయితీ ఇన్చార్జి కార్యదర్శి బాధ్యతలను లక్ష్మీపురం కార్యదర్శి హేమాంజలికి బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం పనిచేస్తున్న అలమండ కార్యదర్శి లక్ష్మి మెడికల్ లీవ్‌లో వెళ్లడంతో ఈస్థానంలో హేమాంజలిని నియమించినట్లుగా అధికారులు తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆమె బాధ్యతలను స్వీకరించారు.

వరి పంటలో సమగ్ర యాజమాన్యంపై శిక్షణ

విశాలాంధ్ర-జామి: వరి పంటలో సమగ్ర యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం ఎడి డి. భారతీ హాజరై రైతులకు వరి పంటకు సంభందించి పలు సమస్యలపై అవగాహన కల్పించారు. కొత్తవలస వ్యవసాయశాఖ ఎడి ఎల్.విజయ మాట్లాడుతూ శతశాతం రాయితీపై సడోమోనాస్ జీవన ఎరువులను అందజేస్తున్నామని వివరిస్తూ వారి చేతుల మీదుఆ పొలం బడి రైతులకు అందజేసారు. వీటిని పిచికారీ చేస్తే అగ్గి తెగులు, పొడ తెలగులు, మానిపండు తెగులు నివారించుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్, సహాయ వ్యవసాయాధికారి కరీం, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల విధానం

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

సీసీఆర్సీ కార్డులున్న రైతులకు రుణ సదుపాయం కల్పించాలి : కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్

విశాలాంధ్ర-విజయనగరం : వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా జిల్లాలో పంటల విధానాన్ని అమలు చేయాలని, పరిస్థితి చేయిదాటక ముందే ప్రత్యామ్నాయ చర్యలను తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. తక్కువ కాలంలో అందుబాటులోకి వచ్చే పంటలను సూచించాలని ఆ మేరకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భవిష్యత్తులో ఉండే మార్కెట్ పరిస్థితులను బేరీజు వేసుకొని కొనుగోలు డిమాండ్ ఉన్న పంట రకాలనే ప్రోత్సహించాలని హితవు పలికారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన పంటల విధానం, ఎరువులు, విత్తనాల సరఫరా, వర్షాభావ పరిస్థితులు, హామీ ధ్వార్ల చెల్లింపు తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణ బాగా ఉండాలని అప్పుడే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవగలమని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు.సమావేశంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి నివేదిక చదివి వినిపించారు. గత సీజన్లో తీసుకున్న నిర్ణయాలు వచ్చిన ఫలితాలను వివరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు అన్ని రకాల పంటలకు సంబంధించి 60 శాతం నాట్లు పూర్తయ్యాయని, జూన్, జులై నెలలో పోల్చితే 9.4 శాతం వర్షపాతం అధికంగా నమోదయ్యిందని పేర్కొన్నారు. ఆగస్టు నెలలో కొంచెం వర్షపాతం తక్కువగా నమోదయ్యిందని సెప్టెంబర్ మాసంలో అనుకూల వర్షాలు ఉండొచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపినట్లు వ్యవసాయ శాఖ అధికారి సమావేశంలో ప్రస్తావించారు. జిల్లా వ్యాప్తంగా 505 ఆర్.బి.కె.ల్లో, 138 గోదాముల్లో ఖరీఫ్ సీజన్ అవసరాలకు సరిపడా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచామని వివరించారు. డ్రోన్లను వినియోగించేలా చాలా మంది రైతులను సమాయత్తం చేశామని, 17 మంది రైతులకు సంబంధిత శాఖ నుంచి అనుమతులు కూడా మంజూరు చేశామని వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పంటల విధానాన్ని అమలు చేయాలని, దానికి సంబంధించిన కార్యాచరణను రూపొందించి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సంప్రదాయ వంగడాలు కాకుండా నూతన వంగడాల గురించి రైతులకు తెలపాలని ఆ దిశగా తగిన ప్రోత్సాహం అందించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను తట్టుకొని, తక్కువ కాలంలో పంట చేతికి వచ్చే పంట రకాలను ప్రోత్సహించాలని హితవు పలికారు. సాధ్యమైనంత వరకు 1001, 1010 రకాలకు బదులుగా ఎన్.ఎల్.ఆర్. 34449 రకాన్ని అందుబాటులో ఉంచాలని, జిల్లా అవసరాలకు సరిపడా సుమారు 10 వేల క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులను జడ్పీ చైర్మన్ ఆదేశించారు. ఈ-క్రాపింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని చెప్పారు. గోదాముల్లో ప్రస్తుతమున్న 1.33 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని మరింత పెంచాలని సూచించారు. అవసరమైన గోదాములను నిర్మించాలని చెప్పారు. తోటపల్లి నుంచి వారం రోజుల్లోగా విజయనగరం బ్రాంచ్ కెనాల్ కు నీరు విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వామ్యమైన హమాలీలకు వీలైనంత త్వరగా ఛార్జీలను చెల్లించాలని చెప్పారు. సమావేశం అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడిన జడ్పీ చైర్మన్ వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, తీసుకుంటున్న చర్యలు, అమలు చేస్తున్న విధానాల గురించి వివరించారు.

చెరుకు రైతులకు సంతృప్తికర ధర అందించాలి

సుగర్ కేన్ కమిషనర్ కేంద్రం నిర్ణయించిన ధరలను వివరిస్తూ రికవరీ శాతం 10.25 శాతం ఉన్నట్లయితే రూ.3,150 చెల్లిస్తుందని స్పష్టం చేశారు. దీనిపైన స్పందించిన జడ్పీ చైర్మన్ ఎలాంటి షరతులు లేకుండా కేంద్రం నిర్ణయించిన విధంగా టన్నుకు రూ.3,150 చెల్లించినట్లయితే లాభదాయకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో చెరుకు పండించే రైతులకు సంతృప్తికర రీతిలో ధర చెల్లించాలని పేర్కొన్నారు.

15 రోజుల పాటు తోటపల్లి నుంచి సాగునీరు

తోటపల్లి నుంచి విజయనగరం బ్రాంచ్ కెనాల్ కు సాగునీరు విడుదల చేయాలని జడ్పీ చైర్మన్ ఆదేశించగా ఈఈ స్పందిస్తూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 5.8 టీఎంసీల నీటిని విడుదల చేశామని బదులిచ్చారు. 15 రోజుల పాటు విజయనగరం బ్రాంచ్ కెనాల్ కు నీటిని విడుదల చేస్తామని తెలిపారు.

సీసీఆర్సీ కార్డులున్న వారికి రుణ సదుపాయం కల్పించాలి : కలెక్టర్

సీసీఆర్సీ కార్డులున్న కౌలు రైతులకు కూడా రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ సంబంధిత అధికారులను సూచించారు. అర్హతలు, నిబంధనలు బట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని హితవు పలికారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల వెంకటేశ్వర రావు, ఇతర సభ్యులు, డీసీఎంఎస్ చైర్ పర్సన్ అవనాపు భావన, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.టి. రామారావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన ప్రతి ఓటు పరిశీలన

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జిల్లాలో తొలగించిన ప్రతి ఓటు పరిశీలించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు పునశ్చరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలగించిన ప్రతి ఓటు పరిశీలించుటకు ప్రత్యేక అధికారులను నియమించామని చెప్పారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్వయంగా పరిశీలిస్తున్నట్లు అన్నారు. జిల్లాలో ఇంటింటి ఓటరు విచారణ 0.19 శాతం మాత్రమే పెండింగ్ ఉందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 1,98,633 ఓటర్లు ఉండగా 452 మందిని, కురుపాం నియోజకవర్గంలో 1,86,700 ఓటర్లు ఉండగా 98 మందిని, పార్వతీపురం నియోజకవర్గంలో 1,87,815 ఓటర్లు ఉండగా 93 మందిని పరిశీలించాల్సి ఉందని తెలిపారు. సాలూరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,97,825 ఓటర్లు ఉండగా 822 మందిని పరిశీలించాల్సి ఉందని తెలిపారు. ఇంటింటి విచారణలో 4,622 మంది లేనట్లు (ఆబ్సెంట్) గుర్తించామని ఇందులో పాలకొండ నియోజకవర్గంలో 1,747 మంది, కురుపాం నియోజకవర్గంలో 446 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 1,131 మంది, సాలూరు నియోజకవర్గంలో 1,298 మంది ఉన్నారని చెప్పారు. 3,213 మంది శాశ్వతంగా ఆయా గ్రామాల నుండి వెళ్లిపోయిన ఓటర్లను గుర్తించామని అందులో పాలకొండ నియోజకవర్గంలో 1,722 మంది, కురుపాం నియోజకవర్గంలో 244 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 836 మంది, సాలూరు నియోజకవర్గంలో 411 మంది ఉన్నారని పేర్కొన్నారు. 13,994 మంది ఓటర్లు మృతి చెందినట్లు గుర్తించగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 4,876 మంది, కురుపాం నియోజకవర్గంలో 2,457 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 2,824 మంది, సాలూరు నియోజకవర్గంలో 3,837 మంది ఉన్నారని అన్నారు. 1,861 డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు గుర్తించగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 1,051 మంది, కురుపాం నియోజకవర్గంలో 194 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 321 మంది, సాలూరు నియోజకవర్గంలో 295 మంది ఉన్నారని అన్నారు. జిల్లాలో మొత్తం దరఖాస్తులు 95,141 అందగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 33,382, కురుపాం నియోజకవర్గంలో 29,195, పార్వతీపురం నియోజకవర్గంలో 12,891, సాలూరు నియోజకవర్గంలో 19,673 ఉన్నాయని చెప్పారు. ఇందులో 1,152 తిరస్కరించగా, 15,139 ఆంగీకరించడం జరిగిందని, 18,228 ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 60,622 పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. ఓటరు జాబితాలో దిద్దుబాటు కోసం ఫారం 8క్రింద 60535 దరఖాస్తులు అందాయని ఆయన అన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 18752, కురుపాం నియోజకవర్గంలో 19197, పార్వతీపురం నియోజకవర్గంలో 8841, సాలూరు నియోజకవర్గంలో 13745 ఉన్నాయని చెప్పారు. ఫారం 6 క్రింద 16686 దరఖాస్తులు అందగా పాలకొండ నియోజకవర్గంలో 5,794, కురుపాం నియోజకవర్గంలో 5533, పార్వతీపురం నియోజకవర్గంలో 2,072, సాలూరు నియోజకవర్గంలో 3,287 ఉన్నాయని చెప్పారు. ఫారం 7 క్రింద 17,920 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 8836, కురుపాం నియోజకవర్గంలో 4,465, పార్వతీపురం నియోజకవర్గంలో 2,978, సాలూరు నియోజకవర్గంలో 2,641 ఉన్నాయని చెప్పారు. ఏప్రిల్ 15 నుండి ఆగస్టు 29 వరకు 3,365 ఓట్లు చేర్చగా పాలకొండ నియోజకవర్గంలో 2,182, కురుపాం నియోజకవర్గంలో 460, పార్వతీపురం నియోజకవర్గంలో 447, సాలూరు నియోజకవర్గంలో 276 ఉన్నాయని చెప్పారు. 2,107 ఓట్లు తొలగించడం జరిగిందని, పాలకొండ నియోజకవర్గంలో 799, కురుపాం నియోజకవర్గంలో 1,144, పార్వతీపురం నియోజకవర్గంలో 113, సాలూరు నియోజకవర్గంలో 51 ఉన్నాయని చెప్పారు. 12,756 ఓటరులకు చేర్పులు మార్పులు చేయడం జరిగిందన్నారు. పాలకొండ నియోజక వర్గంలో 10,668, కురుపాం నియోజకవర్గంలో 108, పార్వతీపురం నియోజకవర్గంలో 1,876, సాలూరు నియోజకవర్గంలో 204 ఉన్నాయని చెప్పారు. ఓటరు జాబితాలో తప్పులు గమనిస్తే దరఖాస్తు చేయవచ్చని, ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, ఇవిఎంలు వస్తున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గొట్టాపు వెంకట నాయుడు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి టి. వెంకటరమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసరావు, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యాభ్యాసన సామర్థ్యాల మెరుగుకే శిక్షణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఈ శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో విద్యాభ్యాసన సామర్థ్యాల తో పాటు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు మెరుగుకు దోహదపడు తుందని మండల ఒకటో విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరకముడిదాం మండలంలో సగం మంది ప్రాథమిక ఉపాధ్యాయులకు సముదాయ సమావేశం జరిగింది. ఈ సముదాయ సమావేశమునకు వచ్చిన మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక ఉపాధ్యాయుడు సమకాలీనంగా ఉండాలని విద్యార్థులతో మమేకమైన బోధన సాగించాలని సూచించారు. కార్యక్రమంలో గోపన్నవలస మెరకముడిదాం కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు కొల్లి ఎల్లంనాయుడు, సి ఆర్ పి లు, సిఆర్ఎం టి రాజినాయుడు, రిసోర్స్ పర్సన్ రమేష్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2న జీడిపిక్కలు వేలం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం అటవీ జిల్లా పరిధిలో సెప్టెంబర్ 2వ తేదీన 16 వందల కిలోల జీడి పిక్కలు వేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అటవీ అధికారి జిపిపి ప్రసూన తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా అటవీ అధికారి ప్రసూన ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొండ డివిజన్ వండవ గ్రామంలో 2023 సీజనుకు సంబంధించి 60 హెక్టార్ల విస్తీర్ణంలో 16 వందల కిలోల జీడి పిక్కలు వేలం ద్వారా విక్రయానికి ఉన్నాయని, ఆసక్తి కలవారు పార్వతీపురం అటవీ కార్యాలయంలో సెప్టెంబర్ 2వ తేదీన జరిగే వేలంలో పాల్గొని కొనుగోలు చేయవచ్చునని తెలిపారు.

ఘనంగా గిడుగు వెంకట రామ్మూర్తి 160 వ జయంతి

విశాలాంధ్ర-వంగర : మండల కేంద్రం వంగరలో గిడుగు వెంకట రామమూర్తి 160 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రంథాలయ కార్యాలయం వద్ద ను తెలుగు భాషా పితామహుడు రామ్మూర్తి వర్ధంతి వేడుకల ను విద్యార్థులు, తదితరు లతో చేశారు.గ్రంథాలయ ఇన్ ఛార్జ్ రేవ యన్ బీవీ రమణ మూర్తి గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి ముందుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన తెలుగు భాషకోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్,మండల పరిషత్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై రెవెన్యూఅధికారులు స్పందించరేం : టీడీపీ ఫైర్

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో మండల రెవెన్యూ కార్యాలయ పరిసరాలంతా ఆక్రమణ లు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని మండల టిడిపి నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి హద్దులు లేకుండా పోయాయని దీన్ని ఆసరాగా తీసుకుని కబ్జాదారులు రెచ్చిపోతున్నారని ఆయన అన్నారు.కళ్ళ ఎదురుగా కనిపించిన ఆక్రమణ అడ్డుకోవడంలో అధికారులు విఫలం అవుతూ వస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల ఆక్రమణ వెనుక కొంతమంది మండల రెవెన్యూ ఉద్యోగుల చేతివాటం ప్రదర్శిస్తూ తమ సొంత స్థలాలలా విక్రయించుకుని పోతున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం మండల కేంద్రంలో జరుగుతున్న పలు ఆక్రమణలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులకు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద అడగడం జరిగిందని అన్నారు. అలాగే జగనన్న కాలనీలో పేదల కంటే పెద్దలకే కేటాయించారని వాటిపై కూడా సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా తాసిల్దార్ కార్యాలయం పరిసరాల్లో జరుగుతున్న ఇల్ల నిర్మాణాల గురించి తాము ఎవరికీ పట్టాలు ఇవ్వలేదని గతంలో ఎవరైనా ఇచ్చి ఉంటే ఆధారాలు చూపాలని అడగడం జరిగిందని తాసిల్దార్ ఏ సూర్యనారాయణ విశాలాంధ్ర కు తెలిపారు. ప్రస్తుతం ఏ విధమైన నిర్మాణా జరగకుండా నిలిపివేయడం జరిగిందని ఆయన అన్నారు.

సింగవరంలో జనసేన గడపగడపకు

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం, డెంకాడ మండలం, సింగవరం గ్రామంలోని %రాజు% కాలనీ లో జనసేన నాయకులు లోకం మాధవి ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమం నిర్వహించారు. అన్ని వయసుల వాళ్ళు అమే అడుగులో అడుగు కలిపి ఈ ప్రభుత్వం తో విసుగు చెందామని ఈసారి మిమ్మల్ని గెలిపించుకుంటామని అమకు తెలియచేసుకున్నారు, ఇక్కడ తమకు కాలువలు కూడా సరిగా నిర్మించలేదు అని కలువ నీరు తాము నివసిస్తున్న పాక ఇళ్ళలోకి వచ్చి చేరుతున్నాయి అని కనీసం తాము తిండి వండుకొని తినాలి అన్నా చాలా కష్టంగా ఉందని తెలిపారు, అలాగే ఈ వై.సి.పి ప్రభుత్వం మేము 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని జగనన్న కాలనీలకు తీసుకుని మాకు అన్యాయం చేసిందని కనీసం ఆ జగనన్న కాలనీలో ఇళ్ళ స్థలాలను కూడా అధికారులు తమకు ఇవ్వలేదని వాపోయారు, అలాగే గ్రీన్ వర్కర్స్ కు గత 9 నెలలు గా జీతాలు ఇవ్వటం లేదని తమ వ్యధను లోకం మాధవి గారికి విన్నవించుకున్నారు. కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడుతూ లాండ్ పుల్లింగ్ సమస్యని న్యాయస్థానాల ద్వారా ఎదురుకుందామని భరోసాను ఇచ్చారు, అలాగే గ్రీన్ వర్కర్స్ కోసం ఒక కార్యాచరణ రూపొందించి సమస్య మీద పోరాటం చేద్దామని తెలియచేశారు.

మహిళలకు అండగా జనసేన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని, మహిళలు అన్ని రంగాల్లో చురుకైన పాత్ర పోషించాలని, పురోళలు అడుగు జాడల్లో మహిళలు ప్రేరణ పొందాలని, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు అండగా ఉంటామని జనసేన నేతలు గురాన అయ్యలు,తుమ్మి లక్ష్మీ, కాటం అశ్విని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా హోటల్ జివిఆర్ వద్ద బుధవారం జనసేన రాఖీల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు జనసేన కృషి చేస్తుందని, మహిళలకు ఇబ్బందులు ఎదురైతే జిల్లా న్యాయవిభాగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని పేర్కొన్నారు. రోజురోజుకూ అత్యాచారాలు, దాడులు పెరిగి పోయాయని అన్నారు. దిశ చట్టం ప్రచారార్భాటమేన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు వీర మహిళలు పోరాడి వారికి అండగా నిలవాల ని పిలుపునిచ్చారు. మద్యపాన నిషేధం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నేడు మద్యమే ప్రధాన ఆదాయ వనరుగా చేసుకొని మోసం చేశారన్నారు. నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ మహిళల తాళిబొట్లు తెంచుతున్న దుర్మార్గ పాలన నడుస్తోందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో మహిళలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నేతలు చక్రవర్తి, రవితేజ,పృథ్వి, మాతా గాయిత్రి, సుంకరి వంశీ,కృష్ణ,పవన్, కళ్యాణ్, సాయి, అడబాల వెంకటేష్, ,పవన్ కుమార్, అభిలాష్, గవర శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుండి 16 మంది ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరగబోయే 2వ బిర్సా ముండా ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుండి 16 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని వీరికి జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు సిహెచ్ వేణుగోపాలరావు అభినందనలు తెలిపారు. రాంచీలో జరగబోయే ఈ పోటీల్లో క్రీడాకారులు విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం క్రీడలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని దీనిని దృష్టిలోపెట్టుకొని చిన్ననాటి నుండే విద్యార్థులంతా క్రీడల పై ఆసక్తి చూపాలన్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో పనిచేయాలి

విశాలాంధ్ర-బెలగాం : ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల ఆరోగ్య వివరాలకు సంబంధించిన ఓపి, ఐపి రికార్డులను పరిశీలించారు. ఎటువంటి అనారోగ్య లక్షణాలతో ఎక్కువగా వస్తున్నారు, ఏ విధమైన చికిత్స అందజేస్తున్నారు తదితర అంశాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో అందజేస్తున్న మందులు, చికిత్స వివరాలు అడిగారు. అనంతరం వ్యాక్సిన్ నిల్వల నిర్వహణ రికార్డుల పరిశీలించారు. టీకా నిర్వహణకు ముందస్తు ఖచ్చితమైన ప్రణాళిక ఉండాలని, వ్యాధినిరోధక టీకా వేయబడని పిల్లలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె. శిరీష, సూపర్ వైజర్లు సింహాచలం, జయగౌడ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

డి.కె.పట్నం, అడారు లలో మహాశక్తి కార్యక్రమం

విశాలాంధ్ర- పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన కొత్త మేనిఫెస్టో, మహాశక్తి కార్యక్ర మంలను పరిశీలించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర, మాజీ శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ లు పిలుపునిచ్చారు. బుదవారం మండలంలోని డికె పట్నం, అడారు గ్రామాల్లోని టీడీపీ అధ్యర్యంలో జరిగిన కార్యక్రమాల్లో వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. యువగలం పథకం కింద 20 లక్షల ఉద్యోగ కల్పన,పేదవాడిని ఆర్థికంగా అభివృద్ధి చేయడం తదితర టీడీపీ కార్యక్రమాలపై వారు వివరించారు.ఈకార్యక్రమంలోటీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు నిబద్దతతో పనిచేయాలి

ఎంపిపి అనుషా రెడ్డి

విశాలాంధ్ర-భోగాపురం: అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఎంపిపి అనుషా రెడ్డి అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో అధికారులు ఆయా శాఖల్లో ఉన్న పురోగతిని వివరించారు. రైతులందరూ సెప్టెంబర్ 15లోగా ప్రస్తుతం పండిస్తున్న పంటకు ఈక్రాప్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలో 12 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని వారికి త్వరలోనే పట్టాలు అందజేస్తామని, ప్రారంభించి మధ్యలో ఆపేసిన భోగాపురం పడమర, ముంజేరు గ్రామాల్లో రీ సర్వే ప్రారంభిస్తామని తాసిల్దార్ చింతా బంగారు రాజు తెలిపారు. సముద్రంలో మత్స్యకారుడు చనిపోయిన వారి మృత దేహం లభ్యంకాని వారికి 7 సంవత్సరములు వరకు మరణ ధ్రువపత్రం ఇవ్వటం లేదని ఆ కారణంగా వారి కుటుంబ సభ్యులకు రావలసిన జీవిత బీమా, మత్స్యకార భరోసాలు అందటం లేదని, అలాంటి వారిని ఆదుకొని వెంటనే మరణ ధ్రువ పత్రం ఇప్పించవలసిందని చేపల కంచేరు సర్పంచ్ ఎంపిపి దృష్టికి తీసుకువచ్చారు. సత్వరమే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఎం పి పి అనుషా రెడ్డి తెలిపారు. గ్రామాల్లో నెల కొన్న సమస్యలపై సర్వసభ్య సమావేశంలో చర్చించకుండా సర్వ సభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులైన చాలామంది ఎంపిటిసీలు, సర్పంచ్ లు హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపీలు రావాడ బాబు, పదాల సత్యవతి, తహసీల్దార్ బంగార్రాజు, ఎంపీడీఓ అప్పలనాయుడు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

ఈవియం గొడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఇవియం లను భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఇవియం యంత్రాల స్థితిని పరిశీలించారు. గోడౌన్ దగ్గర పోలీసు బందోబస్త్ ను, పరిసరాలను, సీసీ కెమెరాలను కలెక్టర్ పరిశీలించారు. సీసీ కెమెరాలు పనితీరు, రికార్డింగ్ ఫుటేజ్ గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలో రాబోయే సాధారణ ఎన్నికలను పగ డ్బందీగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముం దుగానే ఇవియం యంత్రాలను సిద్ధం చేయాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రేషనలైజేషన్ తదితర ప్రక్రియలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, తహసీల్దార్ శివన్నారాయణ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహాశక్తి మేనిఫెస్టో పై అవగాహన

విశాలాంధ్ర-దత్తిరాజేరు :టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఇటీవల మహానాడులో ప్రకటించిన మహాశక్తి మేనిఫెస్టో పై బుధవారంసాయంత్రం మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి ఆధ్వర్యంలో టీ బూర్జి వలస, భూపాలరాజపురం గ్రామాలలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళల కోసం ప్రకటించిన ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం సమరభేరి

విశాలాంధ్ర-సాలూరు టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న టువంటి ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే నిలిపివేయాలి అని సిపిఎం కమిటీ సభ్యులు ఎన్.వై నాయుడు అన్నారు. బుధ వారం సాలూరు పట్టణంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని, సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలూరు పట్టణంలో నేటి నుండి సెప్టెంబర్ 4 వరకు వివిధ దశలలో ఆందోళన, పోరాటాలను నిర్వహిస్తున్నామని సిపిఎం పట్టణ కమిటీ తెలిపింది. ప్రజలపై భారాలు నిలిపివేయాలని సంతకాల సేకరణ చేపడుతున్నట్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్.వై నాయుడు అన్నారు,ఏడీఏ, ఎన్డిఏడి, వార్డులలో జరిగినటువంటి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకులు ధరలు అదుపు చేయక పోవడంతో ,సామాన్య, మధ్యతరగతి, పేదలంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి, కందిపప్పు, నూనె, ఇతర వస్తువులు సరఫరా చేయాలని, గ్రూప్ వన్ ,గ్రూప్ టు ,డీఎస్సీ, నోటిఫికేషన్ వెంటనే వేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు రాముడు, దుర్గ, హరిబాబు చంటి, కనక మహాలక్ష్మి, నీత పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి నేరసమీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధ్యర్యంలో పోలీస్ అధికారులతో అర్ధ సంవత్సర నేరసమీక్షా సమావేశంను బుధవారం నిర్వహించారు. గతఅర్థ సంవత్సరంలో నమోదైన ,దర్యాప్తులో ఉన్న తీవ్రమైన నేరాల కేసులను సమీక్షించారు. పెండింగులో ఉన్న గ్రేవ్ కేసులు ,ఎన్‌డిపిఎస్ కేసులు ,ఐటి యాక్ట్ కేసులు , మహిళల మీద జరిగే అన్యాయాలు, ప్రొపర్టీ దొంగతనాల కేసుల గురించి సమీక్షించి వాటి దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు పోక్సోచట్టం, దిశ మొబైల్ యాప్ పట్ల విద్యార్థి నులకు, మహిళలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు సందర్శించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేకచర్యలు చేపట్టి, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతరీతిలో అవగాహన కల్పించి వాహన తనిఖీలు చేపట్టా లన్నారు. ఎం.వి.నిబంధనలు అతిక్రమించిన వారిపై చలానాలు విధించాలని, జైలు, ఇండ్ల దొంగతనాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అక్రమ మద్యం అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు .అధ్యశ్యంలేమిల్లో దర్యాప్తుచేసి, తప్పిపోయిన వారిని ట్రేస్ చెయ్యాలని,ఫ్యాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రాబోయే లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతగల పిటి కేసుల స్థితిగతులను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు వచ్చు బాధితుల ఫిర్యాదులను స్వీకరించి కేసు కట్టి ముద్దాయిలను రిమాండ్ కు పంపినంత మాత్రాన బాధితులకు పూర్తి న్యాయం జరగదని, కేసులను సమగ్ర దర్యాప్తు చేసి అన్ని రకాల భౌతిక సాంకేతిక సాక్ష్యాధారాలతో చార్జిషీటులను కోర్టు నందు పైల్ చేసి కోర్టు విచారణ సమయంలో ముద్దాయిలు, బాధితులు, సాక్షులు అందరూ హాజరయ్యేలాగా ఒక దర్యాప్తు అధికారి గా మీరే దగ్గరుండి చూసుకోవాలన్నారు. కేసు విచారణ సమయంలో సాక్షులను, బాధితులను కేసు పూర్వ పరాలు గురించి తర్ఫీదు చేయాలన్నారు. సారిపల్లిలోని పోలీసు శిక్షణ కేంద్రంలో నిర్వహించిన అర్ధ సంవత్సర ఫైరింగ్ ప్రాక్టీసులో జిల్లాలో పని చేస్తున్న అధికారులు పాల్గొని, ఫైరింగ్ ప్రాక్టీసు చేయగా, ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో ప్రతిభ కనబర్చిన డిప్యుటీ స్పెషల్ బ్రాంచ్ సిఐ సి.హెచ్. లక్ష్మణరావు ప్రధమ స్థానంలోను, డిసిఆర్బీలో ఎస్ఐగా పని చేస్తున్న వి. పాపారావు ద్వితీయ స్థానంలోను , పార్వతీపురం ఏఎస్పీ సునీల్ షరోన్ (ఐపిఎస్) తృతీయస్థానంలో నిలవగా, వారిని జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలను అందజేసారు. అదేవిధంగా పోలీసు విధులను సమర్ధ వంతంగా నిర్వహించిన కేసులు పురోగతి సాధించడంలో ప్రతిభ కనబరిచిన సీఐలు కె. మురళీధర్, సిఎచ్. శ్రీనివాస రావు, పాచిపెంట ఎస్ ఐ ప్రకుద్దిన్ లకు, సిబ్బంది కె. పరసన్న, పి.ఉమ,సిఎచ్. హేమ సుందర్, జి. సురేష్, ఎం. రాజేష్, డి. సాంబమూర్తి ,ఎం. అప్పన్న, జి.వి.ఎస్. శివప్రసాద్, ఎ.వి. రామినాయుడులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.ఈనేర సమీక్ష సమావేశంలో పార్వతీపురం సబ్ డివిజన్ ఎస్పీ సునీల్ షరోన్ ,డిఎస్పీలు జివి కృష్ణారావు , ఎస్పి %సి% ఎస్పి సెల్ డిఎస్పి జి .మురళీధర్, పిసిలు బడే వెంకట నాయుడు, గొర్లి వెంకటరమణ, ఎస్బి సిఐ సిఎచ్. లక్ష్మణరావు , డి.సి.ఆర్.బి. సి ఐ ఎస్పీ ప్రభాకరరావు, జిల్లాలోని సిఐలు , ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.